బీసీల కోసం పోరాడిన నేత కాసాని జ్ఞానేశ్వర్

ఆల్విన్‌కాలనీ: సబ్బండ వర్గాల హక్కుల కోసం పోరాటం చేసిన నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ అని కాసాని వీరేష్ ముదిరాజ్ అన్నారు. జగద్గిరి గుట్టలోని వేంకటేశ్వరనగర్‌లో మున్నూరు కాపు నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరేష్ ముదిరాజ్ మాట్లాడుతూ.. బహుజనుల హక్కుల కోసం అహర్నిశలు కృషి చేసి, అనేక ఉద్యమాలు చేసిన వ్యక్తిని పార్లమెంట్‌కు పంపితే మన హక్కులపై మాట్లాడే అవకాశం ఉంటుందని అన్నారు. మొట్టమొదటిగా బీసీ కులాల కోసం చిత్తశుద్ధితో పోరాడిన నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ అని గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలు ప్రస్తుతం కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు మద్దతు పలకటం చాలా సంతోషకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రంగారావు, సతీష్ కుమార్, బీ. నర్సింగ్ రావు, భిక్షపతి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కాసానికి మద్దతుగా ఎమ్మెల్యే గాంధీ ప్రచారం

ఆల్విన్‌కాలనీ: శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఆదేశాల మేరకు బీఆర్‌ఎస్ నాయకులు ఆల్విన్‌కాలనీ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆల్విన్ కాలనీ ఫేజ్ 2, ఆదిత్యనగర్, రాఘవేంద్ర కాలనీ, సాయినగర్ వెస్ట్ కాలనీల్లో ప్రచారంలో కాలనీ అధ్యక్షుడు కృష్ణారావు, కట్ట శ్రీను, రాజేష్ చంద్ర, కాశీనాద్ యాదవ్, చిన్నోళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ మాజీ అధ్యక్షుడు జిల్లా గణేష్ మాట్లాడుతూ బీఆర్‌యస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు ఓట్లు వేసి గెలిపించాలన్నారు.

చేవెళ్లలో గెలుపు బీజేపీదే..

ఆల్విన్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ కృష్ణవేణి నగర్, శ్రీరామనగర్ కాలనీలో బీజేపీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరోసారి నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ ఘన విజయం సాధించబోతున్నదని ధీమా వ్యక్తం చేశారు. కొండా విశ్వేశ్వర్‌రెడ్డి నాయకత్వం పట్ల, ప్రజాసేవపై ఆయనకున్న శ్రద్ధాశక్తులు ప్రజలందరినీ విశేషంగా ఆదరించాయన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రామరాజు, నవీన్‌గౌడ్, అరుణ్‌కుమార్, శేషయ్య, వెలగల శ్రీనివాస్, వేణుగోపాల్ యాదవ్, వీరాచారి, సైదమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

శ్రామికుల ఓట్లే కీలకం

మల్కాజిగిరిలో అభ్యర్థుల గెలుపు, ఓటములపై చూపనున్న ప్రభావం

- వేలల్లో పరిశ్రమలు.. అన్ని రాష్ట్రాల నుంచి వలస ఉద్యోగులు, కార్మికులు
- మొత్తం శ్రామికుల సంఖ్య 9,57,853, ఇందులో వలసలు 1,57,326
- భిన్న భాషలు, సంస్కృతులు
- పార్టీ అభ్యర్థులకు అంతు చిక్కని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం



సాక్షి, మేడ్చల్ జిల్లా: వేలల్లో పరిశ్రమలు.. దేశంలోని అన్ని రాష్ట్రాలు, అన్ని ప్రాంతాలకు చెందిన కార్మిక కుటుంబాలతో సందడి.. అన్ని భాషలు, సంస్కృతులు ఇక్కడ కనిపిస్తాయి. ఇలా మినీ ఇండియాగా పేరుగాంచింది. దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గమైన మల్కాజిగిరి పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు మేడ్చల్, ఉప్పల్, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, మల్కాజిగిరి, ఎల్బీనగర్, కంటోన్మెంట్‌ల్లో ఇది స్పష్టమవుతోంది. దేశంలోనే భిన్నమైన లోక్‌సభ నియోజకవర్గంగా మల్కాజిగిరికి పేరుంది. ఇక్కడి రాజకీయ నేతలకు ఇదో సవాల్‌గానే నిలుస్తోంది. ఒక్కసారి పట్టు సాధిస్తే దాన్ని నిలుపుకొనేందుకు ఎన్నో రకాలుగా యత్నించాల్సిందే. ఓ వైపు పరిశ్రమలతో పాటు సాఫ్ట్‌వేర్, వ్యాపారాలు, నిర్మాణ రంగానికి కేంద్రంగా మారింది.

దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం తరలివచ్చిన సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేసే కార్మికులు, ఉద్యోగులతో జనసంద్రంగా మల్కాజిగిరి నియోజకవర్గం కనిపిస్తోంది. పరిశ్రమలకు కేంద్రంగా విరాజిల్లుతున్న మల్కాజిగిరి లోక్‌సభ పరిధిలో కొత్త పరిశ్రమలు, ఐటీ రంగాలకు అవకాశాలను కల్పిస్తోంది. ఇప్పటికే పలు ప్రధాన పార్టీలు కొంతకాలంగా పట్టుసాధించేందుకు ముందుకు సాగుతున్నాయి.

గెలుపు, ఓటములపై శ్రామికుల ఓట్లే కీలకం

మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో అభ్యర్థుల గెలుపు, ఓటములపై శ్రామికుల(వలస కార్మికుల) ఓటర్ల ప్రభావం చూపనున్నాయి. శ్రామికుల ఖిల్లాగా పేరొందిన మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని జనాభాలో 40 శాతం మంది శ్రామికులే ఉన్నారు. ఉప్పల్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, మేడ్చల్, మల్కాజిగిరి, ఎల్బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో శ్రామికులు, ఉద్యోగులు, వివిధ రంగాల్లో పని చేసే అసంఘటిత, సంఘటిత కార్మిక కుటుంబాలు అధికంగా జీవిస్తున్నాయి.

పారిశ్రామిక వాడలిక్కడే..

మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో జీడిమెట్ల, బాలానగర్, కూకట్‌పల్లి, ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కుషాయిగూడ, చర్లపల్లి, మౌలాలి, శామీర్‌పేట్, మేడ్చల్ ప్రాంతాల్లో ప్రభుత్వ రంగ పరిశ్రమలతో పాటు ఇంజినీరింగ్, ఫార్మా, ఫుడ్ ఇండస్ట్రీలు ఉన్నాయి. మౌలాలి ప్రాంతంలో ఫ్యాబ్రికేషన్, స్టీల్, ప్లాస్టిక్ ఫర్నీచర్, కెమికల్, ఎలక్ట్రానిక్స్ తరహా పరిశ్రమలు ఉన్నాయి. ఇక్కడున్న కోకాకోలా కంపెనీల్లో కూడా కార్మికులు, ఉద్యోగులు జీవనోపాధి పొందుతున్నారు. బాలానగర్ పారిశ్రామిక వాడ పరిధిలో ఫ్యాన్లు తయారు చేసే కంపెనీలు, ఆటోమొబైల్ వస్తువుల తయారీ, బీర్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్, ఫాబ్రికేషన్, వైర్ మెష్ యూనిట్లు, ఫుడ్ ప్రొడక్ట్స్, ఫార్మా యూనిట్లు తదితర కంపెనీలు ఉన్నాయి. బీహెచ్‌ఈఎల్, ఆర్‌అండ్‌డీ, హెచ్‌ఏఎల్, ఐడీపీఎల్ (ప్రస్తుతం ఖాయిలా పడిన పరిశ్రమ) ఎన్‌ఆర్‌ఎస్‌ఏ వంటి కంపెనీలు ఉన్నాయి. ఐడీఏ బాలానగర్, ఐడీఏ కూకట్‌పల్లి, సీఐఈ గాంధీనగర్ ఒకే చోట ఉన్నాయి. శామీర్‌పేట్, మేడ్చల్ మండలాల్లో బయోటెక్, కెమికల్, విత్తన చిన్నతరహా పరిశ్రమలు ఉన్నాయి. గుండ్లపోచంపల్లిలో అపరెల్ టెక్స్‌టైల్ పార్కు ఉంది. తుర్కపల్లిలో ఐసీఐసీఐ నాలెడ్జ్ కంపెనీ పేరుతో పరిశ్రమల హబ్ ఏర్పడ్డాయి. ఘట్‌కేసర్, కీసరలో కూడా చిన్న కంపెనీలు ఉన్నాయి. ఈ కంపెనీల్లో వందలాది మంది పని చేస్తున్నారు.

ఐదు అసెంబ్లీ నియోజకర్గాల పరిధిలో..

మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని ఐదు అసెంబ్లీ నియోజకర్గాల పరిధిలో మొత్తం శ్రామికులు 9,57,853 మంది ఉండగా, వివిధ ప్రాంతాల నుంచి వలస వచ్చిన శ్రామికులు 1,57,326 మంది ఉన్నారు. అలాగే, 12,774 భారీ, మధ్యతరహా, సూక్ష్మ పరిశ్రమల్లో 2,33,088 మంది ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తున్నారు. ఇందులో తాజాగా జిల్లాలో 2023–24 సంవత్సరంలో కొత్తగా ఏర్పడిన 1,763 సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలతో 10,758 మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయి. వీరంతా నియోజకవర్గం పరిధిలో నివసిస్తున్నారు. అలాగే, కుటీర పరిశ్రమలు, నిర్మాణ రంగాల్లో వేలాదిగా పని చేసే సంఘటిత, అసంఘటిత కార్మిక కుటుంబాలు కూడా వేలల్లో ఇక్కడే ఉంటున్నారు. నూతన పారిశ్రామిక విధానాల్లో భాగంగా మరో 783 భారీ, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలను



వివిధ ప్రాంతాల నుంచి..

పరిశ్రమల్లో పని చేసేందుకు ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులు భారీగా తరలివచ్చారు. ఇక్కడే స్థిర నివాసం ఏర్పర్చుకున్న కుటుంబాలు వేలల్లోనే ఉంటాయి. ఇక నిత్యం హైదరాబాద్ పరిసర ప్రాంతాల నుంచి ఇక్కడికి వేలాది మంది ఉపాధి నిమిత్తం రాకపోకలు సాగిస్తుంటారు. దీంతో నియోజకవర్గంలోని చాలాచోట్ల కొత్త కాలనీలు సైతం ఏర్పడ్డాయి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు సైతం ఇక్కడే స్థిరనివాసం ఏర్పర్చుకున్నారు. ఐదు నియోజకవర్గాల పరిధిలో వందలాదిగా ఆధునిక వసతులు కలిగిన విల్లాలను నిర్మించారు.



రూ.12,523 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ కొత్త పరిశ్రమల ఏర్పాటుతో మరో 46,356 మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు లభించనున్నాయి. అలాగే, కుటీర పరిశ్రమలు, నిర్మాణ రంగాల్లో వేలాదిగా పని చేసే సంఘటిత, అసంఘటిత కార్మిక కుటుంబాలు వందలాదిగా ఇక్కడే ఉంటాయి. నూతన పారిశ్రామిక విధానాల్లో భాగంగా జిల్లాలో మరో 783 భారీ, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలను రూ.12,523 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ కొత్త పరిశ్రమల ఏర్పాటుతో మరో 46,356 మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు లభించనున్నాయి. వీరంతా ఇక్కడే జీవనాన్ని సాగిస్తుండటంతో పాటు ఓటు కలిగి ఉన్నారు. వీరి ఓట్లపై ప్రధాన పార్టీల అభ్యర్థుల గెలుపు, ఓటములు ఆధారపడి ఉన్నట్లు స్థానికంగా చర్చ సాగుతోంది.

మహిళలకు పెద్దపీట వేశాం

ఏఐసీసీ సభ్యురాలు జ్యోతిమణి



సమావేశంలో పాల్గొన్న ఏఐసీసీ సభ్యురాలు జ్యోతిమణి, బండి రమేష్, తదితరులు

బాలానగర్: కూకట్‌పల్లి నియోజకవర్గంలోని డివిజన్ల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో సోమవారం బాలానగర్‌లోని పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథులుగా ఏఐసీసీ సభ్యురాలు జ్యోతిమణి, జిల్లా పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, కోఆర్డినేటర్ వినయ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతిమణి మాట్లాడుతూ... నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ ప్రచారం చేస్తూ... రాహుల్ గాంధీ ప్రవేశపెట్టిన పాంచ్‌న్యాయ్, పాంచ్ గ్యారంటీలను ప్రజలకు వివరించాలన్నారు. మేనిఫెస్టోలో మహిళలకు పెద్దపీట వేశామన్నారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసే విధంగా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యం శ్రీరంగం, తూము వేణు, నాగిరెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ఎండీ మోయిజ్, శేరి సతీష్ రెడ్డి, దండుగుల యాదగిరి, గాలి బాలాజీ, డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, ప్రవీణ్, మహేష్ యాదవ్, కృష్ణరాజ్ పుత్, కుక్కల రమేష్, మధు గౌడ్, పుష్పరెడ్డి, రమాదేవి, జ్యోతి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి శంకరమఠంలో ప్రవచనాలు

మోతీనగర్: మోతీనగర్‌లోని శ్రీ శృంగేరి శారదా శంకరమఠంలో ఈ నెల 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు సాయంత్రం 6 నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రవచనం జరుగుతుందని మఠం కార్యనిర్వాహణాధికారి సిఎస్ఆర్ మూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. బ్రహ్మశ్రీ డా. మద్దులపల్లి దత్తాత్రేయశాస్త్రిచే శ్రీ త్రిపురసుందరి వైభవంపై ప్రవచనం ఉంటుందన్నారు. పరిసర ప్రాంత ప్రజలు పాల్గొనాలని కోరారు.

అన్నప్రసాద వితరణ..

జై ఆర్యవైశ్య సేవా సమితి ఆధ్వర్యంలో అమావాస్య అన్న ప్రసాద వితరణ ఉంటుందని నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. 8వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు మోతీనగర్ చౌరస్తా, సంతోష్ నిలయం వద్ద అమావాస్య అన్నప్రసాద వితరణ జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని జై ఆర్య వైశ్య సేవా సమితి నిర్వాహకులు కోరారు.

నియామకం



నియామకపత్రాన్ని అందుకుంటున్న నరేందర్

మోతీనగర్: టీపీసీసీ లీగల్ ఉమెన్ రైట్స్ ఆర్‌టీఐ డిపార్టుమెంట్ కో–కన్వీనర్‌గా మూసాపేట డివిజన్ పాండురంగనగర్‌కు చెందిన సీనియర్ న్యాయవాది నరేందర్‌ను నియమితులయ్యారు. ఈ నియామకపత్రాన్ని సోమవారం చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్ ఆయనకు అందజేశారు. తనపై నమ్మకం ఉంచి ఈ పదవిలో నియమించినందుకు యూపీఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని నరేందర్ పేర్కొన్నారు.

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

ఆల్విన్‌కాలనీ: శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ సమక్షంలో ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం సాయినగర్ వెస్ట్, ఈస్ట్ కాలనీకి చెందిన కాలనీవాసులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో సంజీవ్‌రెడ్డి, దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, అనిల్‌రెడ్డి, ప్రభాకర్, శివరాజ్ గౌడ్, భాస్కర్‌రెడ్డి, బత్తిన వెంకటేష్‌గౌడ్, నరసింగరావు, దొడ్ల భారత్‌గౌడ్, రఘు, శ్రీనివాస్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీగా గెలిపించండి.. మీలో ఒక్కడిగా ఉంటా

మల్కాజిగిరి స్వతంత్ర అభ్యర్థి వైష్ణవి ప్రసాద్



కొత్తపేట మోహన్‌నగర్‌లో స్వతంత్ర అభ్యర్థి వైష్ణవీ ప్రసాద్‌కు మద్దతు తెలియజేస్తున్న శ్రీబాలాజీనగర్ కాలనీ వాసులు

నాగోలు: తనకు ఎలాంటి హై కమాండ్ నాయకులు లేరని ప్రజలే తనకు హైకమాండ్ అని, తనను మల్కాజిగిరి ఎంపీగా గెలిపిస్తే మీలో ఒక్కడిగా ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మల్కాజిగిరి స్వతంత్ర అభ్యర్థి పెండ్యాల శేషసాయి వరప్రసాద్ (వైష్ణవీ ప్రసాద్) అన్నారు. సోమవారం ఎల్‌బీ నగర్ నియోజకవర్గ పరిధిలోని కొత్తపేట డివిజన్ మోహన్‌నగర్‌లోని శ్రీబాలాజీ నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వైష్ణవీ ప్రసాద్‌కు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైష్ణవీ ప్రసాద్‌కు కాలనీ వాసులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్థానిక కాలనీ వాసుల సహకారంతో పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే స్థాయికి ఎదిగానని తెలిపారు. మన పరిధిలో ప్రజా ప్రతినిధులు గెలిచిన నాయకుల వద్దకు వెళితే సమస్యల చెప్పుకునే సమయం కూడా ఇవ్వడం లేదని అన్నారు. మీకు నిత్యం అందుబాటులో ఉండే.. మీదగ్గర ఉండే తనను ఎంపీ గెలిపిస్తే నిరంతరం మీలో ఒక్కడిగా ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ప్రజా సంకల్పంతో మాల్కాజిగిరిని అభివృద్ధి పథంలో ముందు ఉంచే అందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు బ్రహ్మశ్రీ సుభాష్ పత్రిజీ ఆశీస్సులతో పిరమిడ్ పార్టీ బలపరచిన తన ఫ్లూట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈసందర్భంగా వైష్ణవీ ప్రసాద్‌కు కాలనీ వాసులు సంఘీభావం తెలియజేశారు. కార్యక్రమంలో శ్రీ బాలాజీ కాలనీ వాసులు గోపాల కిషన్‌రావు, కుమార స్వామి, అరవింద్, శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం, లక్ష్మణ్ రావు వివిధ కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

మైనార్టీల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



న్యూ అల్లాపూర్‌లో జరిగిన సమ్మేళనంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ అల్లాపూర్‌లోని ఎస్‌డీ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం మైనార్టీల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమ్మేళనంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ సబిహా బేగం, బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ బలపర్చిన రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

వాకర్స్‌తో ఎమ్మెల్యే ముఖాముఖి

మోతీనగర్: మూసాపేట డివిజన్‌లోని పీఆర్‌నగర్ పార్కులో సోమవారం బీఆర్‌ఎస్ ముఖ్య నాయకులు, వాకర్స్‌తో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖాముఖి అయ్యారు. ఈ సందర్భంగా ఆయన వాకర్స్‌తో మాట్లాడుతూ... బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్, నాయకులు అంబటి శ్రీనివాస్, సీహెచ్. సత్యనారాయణ, ఎన్. సత్యం, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

కుల సంఘాలతో కార్పొరేటర్ ముద్దం సమావేశం

ఓల్డ్‌బోయిన్‌పల్లి: కుల సంఘాలతో సమావేశాలు ఏర్పాటు చేసి కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ నాయకులు కోరుతున్నారు. సోమవారం కుమ్మరిబస్తీ, యాదవబస్తీ కుల సంఘాల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ హాజరై మాట్లాడారు. మల్కాజ్‌గిరి లోక్‌సభ బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డినే గెలిపించాలని కోరారు. కేసీఆర్ ప్రభుత్వ హాయంలో ఎన్నో పథకాలు అందించామన్నారు. ఇంటింటికీ లబ్ధిదారులు ఉన్నారని మనమందరం కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌కు విజయాన్ని అందించాలని తెలిపారు. బీఆర్‌ఎస్ ఎంపీలు విజయం సాధిస్తే దేశ రాయకీయాల్లో మనదే హవా ఉంటుందని పేర్కొన్నారు. అప్పుడు మరింత అభివృద్ధి చేసుకోగలుగుతామని చెప్పారు. ఈ సమావేశంలో నాయకులు పిట్ల రాజు, కర్రె జంగయ్య, మల్లేష్‌యాదవ్, బుర్రి యాదగిరి, బస్తీవాసులు సత్యనారాయణ యాదవ్, శ్రీనివాస్, విశ్వనాథం, బ్రహ్మచారి, శ్రీధర్‌యాదవ్, చంద్రశేఖర్, పుష్పమ్మ, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాగిడికి మద్దతుగా కార్పొరేటర్ ప్రచారం

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీ డివిజన్ పరిధిలోని వసంత్‌నగర్‌లో సోమవారం కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సురేష్ రెడ్డి, రాజేష్, పాతూరి గోపి, వెంకట్‌రెడ్డి, నాగేశ్వరరావు, కట్టా నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.



పీఆర్‌నగర్ పార్కులో ఎమ్మెల్యే కృష్ణారావు



కుమ్మరిబస్తీ, యాదవబస్తీ సంఘాలతో ముద్దం

ఐరా స్టూడియో కళాకారులకు చక్కటి వేదిక

తరుణ్ మాస్టర్



తరుణ్ మాస్టర్‌తో శ్రావ్య మానస

మోతీనగర్: మోతీనగర్‌లోని ఐరా డాన్స్ స్టూడియో కళాకారులకు చక్కటి వేదికని ప్రముఖ టాలీవుడ్ కొరియోగ్రాఫర్ తరుణ్ మాస్టర్ అన్నారు. సోమవారం ఆయన స్టూడియోని సందర్శించి చిరంజీవి శ్రావ్య మానసని అభినందించారు. అనంతరం ఈ సందర్భంగా తరుణ్ మాస్టర్ నృత్య దర్శకత్వం వహించిన సినిమాలలోని కొన్ని పాటలను అకాడమీ విద్యార్థులు ప్రదర్శించి ఆహుతులను అలరించారు.

ఆదరించి.. ఆశీర్వదించి.. గెలిపించండి
ప్రజా సేవకుడిగా పనిచేస్తా

- మల్కాజ్‌గిరి లోక్‌సభ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్
- స్వర్ణధామనగర్ కాలనీలో బ్రేక్ ఫాస్ట్ మీటింగ్



స్వర్ణధామనగర్ కాలనీలో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

ఓల్డ్‌బోయిన్‌పల్లి: ప్రధాని నరేంద్ర మోదీ హయంలో భారతదేశం రూపురేఖలు మారుతున్నాయని మల్కాజ్‌గిరి లోక్‌సభ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లోని స్వర్ణధామనగర్ కాలనీలో జరిగిన బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లో ఈటల రాజేందర్ పాల్గొని మాట్లాడారు. దేశంలో గతంలో 76 విమానాశ్రయాలు ఉంటే నేడు 153కు పెరిగాయని గుర్తు చేశారు. రైల్వే స్టేషన్లు విమానాశ్రయాల మాదిరిగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. భారత్‌లో పేదలకు 12 కోట్ల టాయిలెట్లను కట్టించి పేదవారి ఆత్మగౌరవాన్ని పెంచారన్నారు. జీఎస్టీని అమలు చేసిన ధీశాలిగా మోదీని అభివర్ణించారు. నిత్యం ప్రజల కోసం అలోచించే వ్యక్తి మోదీ అని.. ప్రభుత్వం అంటే అభివృద్ధే కాదని ప్రజల విశ్వాసాలను కూడా కాపాడాగలిగే వ్యక్తి కొనియాడారు. 500 ఏళ్ల నుంచి ఎదురు చూస్తున్న రామమందిరాన్ని నిర్మించడం గొప్ప విషయమన్నారు. ప్రపంచ అర్థిక వ్యవస్థలో 11వ స్థానంలో ఉన్న భారత్‌ను 5వ స్థానానికి తీసుకొచ్చిన ఘనత మోదీదేనని తెలిపారు. దేశం సుస్థిరంగా ఉండాలి అంటే... మన సంస్కృతి, సంప్రదాయల కాపాడాలి అంటే బీజేపీతోనే సాధ్యమని పేర్కొన్నారు.

నేను సేవకుడిని మాత్రమే...

◆ నేను రాజకీయ నాయకుడిని సేవ చేయాలంటే లక్ష్యంతో రాజకీయాలలోకి వచ్చానన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం కాదని స్పష్టం చేశారు. మీకు నిత్యం అందుబాటులో ఉండి సేవకుడిగా పని చేస్తానని ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ముందుగా వేంకటేశ్వరస్వామి ఆలయం, సరస్వతి జ్ఞాన మందిర్‌లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బ్రహ్మణ సేవ సంఘ సమాఖ్య బీజేపీకి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సమావేశంలో స్వర్ణదామనగర్‌కాలనీ వాసులు, బిల్డర్స్ రాఘవేందర్‌రావు, ప్రభాకర్‌రావు, రాయల మోహన్‌రావు, టీవీ సురేష్, విద్యాసాగర్, గోపాల్, రాంలింగారెడ్డి, ఉమ్మారెడ్డి, మల్లారెడ్డి, కొమ్మినేని సీతరాం, వర్దన్‌రావు, అభిలాష్, శివ, రాజేశ్వరీ, మాధవి, భవానీ, స్వప్న, స్వర్ణ, జనసేన కూకట్‌పల్లి ఇన్‌చార్జి ప్రేం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భారతదేశం మోదీతోనే సుభిక్షం

- కూకట్‌పల్లి ఇన్‌చార్జ్ కాంతారావు
- రెండో విడత బీజేపీ ఇంటింటి ప్రచారం
- మల్కాజ్‌గిరిలో ఈటలను గెలిపించాలి

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి అసెంబ్లీ పరిధిలోని మైత్రీ నగర్, ఏవీబీ పురంలో సోమవారం అధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో రెండో విడత ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి అసెంబ్లీ బీజేపీ ఇన్‌చార్జి మాధవరం కాంతరావు పాల్గొని ఇంటింటికి వెళ్లి బీజేపీ మేనిఫెస్టోతో పాటు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. అనంతరం కాంతారావు మాట్లాడుతూ... ప్రజలు మరోసారి మోదీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. మోదీతోనే భారత దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు.

గాడిద గుడ్డుతో కాంగ్రెస్ కాలయాపన..

గాడిద గుడ్డుతో కాంగ్రెస్ పార్టీ కాలయాపన చేస్తోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేయక ప్రజల దృష్టి మళ్లించేందుకు రిజర్వేషన్ల రాగం ఎత్తుకుందని విమర్శించారు. ఈ విషయంలో కాంగెస్ పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. అన్ని రంగాలకు చెందిన ప్రజలు బీజేపీకే మొగ్గు చూపుతున్నారని తెలిపారు. సుస్థిర పాలన మోదీతోనే సాధ్యమని పేర్కొన్నారు.

బలహీనవర్గాల కష్టాలు తెలిసిన మనిషి ఈటల..

◆ ఉద్యమకారుడు, బడుగు బలహీనవర్గాల కష్టాలు తెలిసిన మంచి మనసున్న మనిషి, మంత్రిగా విశేష అనుభవం కలిగిన మల్కాజ్‌గిరి లోక్‌సభ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా కో కన్వీనర్ పద్మయ్య, కూకట్‌పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్‌రావు, లోక్‌సభ ఇన్‌చార్జి త్రిలోక్, పోలింగ్ బూత్ అధ్యక్షులు, కోఆర్డినేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కూకట్‌పల్లి మైత్రీనగర్, ఏవీబీపురంలో ప్రచారం చేస్తున్న మాధవరం కాంతారావు, కార్యకర్తలు

మహిళ మెడలోని మంగళసూత్రం తస్కరణ

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

కూకట్‌పల్లి: వాకింగ్ చేస్తున్న మహిళ మెడలోనుంచి బంగారు మంగళసూత్రాన్ని గుర్తు తెలియని వ్యక్తి లాక్కొని పారిపోయిన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ప్రభుత్వ ఉపాధ్యాయురాలైన ఉప్పల శైలజ (48) కొలన్ రాఘవరెడ్డి గార్డెన్స్ హైదర్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు. సోమవారం ఉదయం హైదర్‌నగర్‌లోని హైటెన్షన్ రోడ్డులో వాకింగ్ చేస్తుండగా ఆమెను అనుసరించిన ఓ గుర్తు తెలియని వ్యక్తి ద్విచక్ర వాహనంపై వచ్చి ఆమె మెడలోని బంగారు మంగళ సూత్రాన్ని గట్టిగా పట్టుకొని లాక్కొని వెళ్లిపోయాడు. మంగళసూత్రం సుమారు 6 తులాల బరువు ఉంటుందని తెలిపారు. ఆమె కేపీహెచ్‌బీ పోలీసులకు గురువారం ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అనారోగ్యంతో వ్యక్తి మృతి



మృతుడు రాజు

మూసాపేట: అనారోగ్యంతో ఓ భిక్షాటన చేసే వ్యక్తి చనిపోయిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కర్ణాటక రాష్ట్రం బీదర్ సమీపంలో ఔరాద్‌కు చెందిన రాజు (40) కూకట్‌పల్లి కైత్లాపూర్‌లో భిక్షాటన చేస్తుండేవాడు. కై త్లాపూర్ సమీపంలో ఓ వ్యక్తి చనిపోయి ఉండటంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. అక్కడకు చేరుకున్న పోలీసులు మృతదేహన్ని పరిశీలించారు. అనారోగ్య సమస్యలతో చనిపోయి ఉండవచ్చని, భిక్షాటన చేస్తుండేవాడు తెలిసింది. పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.